విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

మోదుమూడి శ్రీహరిరావుకు ఘననివాళి

గుర్రం వెంకటేశ్వరరావు, కోదాటి నారాయణరావు, కట్టా హేమసుందర్‌రావు,పేరిశెట్టి ఉమాకాంతంలను సత్కరిస్తున్న మోదుమూడి రామారావు, శ్రీహరిరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తాతయ్య

విశాలాంధ్ర-మచిలీపట్నం : ప్రజల శ్రేయస్సే ఆయన శ్రేయస్సుగా బతికిన మోదుమూడి శ్రీహరిరావు 24వ వర్ధంతి స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ కృష్ణాజిల్లా ఇన్‌చార్జ్ కార్యదర్శి తాటిపర్తి తాతయ్య శ్రీహరిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీహరిరావు వంటి మహోన్నత వ్యక్తి, త్యాగశీలి సీపీఐలో ఉండడం మన అదృష్టం అన్నారు. మనందరం ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. వారి ఆశయ సాధన కోసం మనం నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక భాస్కరపురంలోని మోదుమూడి రామారావు నివాసంలో జరిగిన సభలో పార్టీలో దీర్ఘకాలంగా పనిచేసిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గుర్రం వెంకటేశ్వరరావు, బీఎస్ఎన్ఎల్‌లో ఇంజినీర్‌గా పనిచేసి పదవీ విరమణ పొంది జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన కోదాటి నారాయణరావు, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు, సీపీఐ నియోజకవర్గ నాయకులు కట్టా హేమసుందర్‌రావు, యువజన ప్రజానాట్యమండలిలో దీర్ఘకాలం పనిచేసి సీపీఐ పెడన నియోజకవర్గం కార్యదర్శి పేరిశెట్టి ఉమాకాంతంలను మోదుమూడి రామారావు సన్మానించి, నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్యకుమార్, కోశాధికారి మోదుమూడి నాగరాజు, ఒంటి పులి లక్ష్మణరావు, యక్కల పితాంబరధరరావు, బి సంధ్యారాణి, లక్ష్మి, సాయి చక్రి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి విడుదల రజనీ

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని శనివారం రాష్ట్ర వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. అనతరం ఏర్పాటుచేసిన సభలో అమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమనన్నారు. రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి పథకాలు ఎంతో ప్రజాదరణ పొందటమే కాకుండా దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పేరుమీద వీటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. టిడిపి గుండెల్లో కొరడా జులిపించే నాని అన్నను రాబోయే ఎన్నికల్లో మరలా గెలిపించాలన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఒక డాక్టర్‌గా పేద ప్రజల కష్టాలను చూసి ఆరోగ్యశ్రీ, 108, 104 పథకాలను ప్రవేశపెట్టారని, ఇవే పథకాలను దేశమంతా అన్ని రాష్ట్రాలలో వినియోగిస్తున్నారన్నారు. ఈ కార్యాక్రమంంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపరజీత్‌సింగ్, అసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవి నారాయనరెడ్డి, అసుపత్రి సూపర్ డైంట్ ఇందిరదేవి, వైసీపీ నాయకలు దుక్కిపాటి శశిభూషణ్, గోర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం

విశాలాంధ్ర-అవనిగడ్డ : గంజాయి విక్రయిస్తున్న అక్రమంగా రవాణా చేస్తున్న, కొనుగొలు చేస్తున్న వినియోగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపినట్లు ఇన్‌చార్జ్ డీఎస్పీ యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్ పరిధిలోని గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న కొనుగొలు చేస్తున్న, వినియోగిస్తున్న కలిగి ఉన్న వారిపై దాడులు నిర్వహించి 16 మందిని అదుపులోనికి తీసుకుని వారి నుండి 14.20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని 6 కేసులను నమోదు చేసినట్లు యుగంధర్ రెడ్డి విలేకరులకు తెలిపారు. జిల్లా ఎస్పీ జాషువా ఆద్వర్యంలో సంవత్సర కాలంలో కృష్ణాజిల్లా పరిధిలో గంజాయి రవాణా, కలిగి ఉన్న, కొనుగొలు, వినియోగం చేస్తున్న వారిపై దాడులు నిర్వహించి 150 మందిని పట్టుకుని వారి వద్ద నుండి 213.665 కేజీల గంజాయిని 3జి.ఎం., ఎం.డి.ఎం.ఎ ను స్వాదీన పరుచుకుని వారిపై 43ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ కేసులు నమోదు చేసి వారిపై హిస్టరీ సీటు ఓపెన్ చేసినట్లు చెప్పారు. కేసులలో విచారణలో భాగంగా మరికొంతమంది ముద్దాయిలను గుర్తించగా వారు పరారీలో ఉన్నవారి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గంజాయి విక్రయాలు నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపి ఎక్కడ అలసత్వం వహించకుండా తగు సమాచారంతో ఆదుపులోనికి తీసుకోవడం జరుగుతుందన్నారు. అవనిగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలో చిత్తూరు ప్రవీణ్ , డొక్కు పోతరాజు, చల్లపల్లి పరిధిలో చిలక అజయ్, కొల్లూరి సాగర్, కనుమూరి పవన్ బాబులను అదుపులోనికి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శ్రీనివాస్ , పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఇద్దరు గంజాయి వ్యక్తులును అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 20వేల రూపాయలు విలువచేసే రెండు కిలోలు గంజాయిని, రెండు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు కూచిపూడి ఎస్సై డి సందీప్ తెలిపారు. కృష్ణాజిల్లా ఎస్పీ పి జాషువా ఆదేశాలతో గుడివాడ డిఎస్పి పి శ్రీకాంత్ పర్యవేక్షణలో పామర్రు సీఐ ఎన్ వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించామని ఆయన తెలిపారు. కూచిపూడి స్టేషన్ పరిధిలో గల గ్రామాలలోని యువకులకు గంజాయి విక్రయిస్తున్న సమయంలో విక్రయ దారులైన పర్లపల్లి లోకేష్ (మొవ్వ), సూర్గం భాను ప్రకాష్ (అయ్యకి) లను కూచిపూడి నుంచి మొవ్వ వెళ్లే మార్గంలో గల ఖాళీ ప్లాట్ల పొలంసమీపంలో మధ్యవర్తుల సమక్షంలో అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామన్నారు. వీరు ఎన్టీఆర్ జిల్లామైలవరం లోని ఒక వ్యక్తి నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు వివరించారు. వీరిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కి పంపమన్నారు.

20 మంది అరెస్ట్

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిర్వహించిన దాడుల్లో డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకొని 20 మందిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ పి.శ్రీకాంత్ తెలిపారు. శనివారం స్థానిక 2టౌన్ పోలీసు స్టేషనులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గుడివాడ డివిజన్ పరిధిలోని 6 పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన దాడుల్లో 20 మంది అరెస్ట్ చేసి 1 బైక్, 16.750 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల అంతా గంజాయి నివారణ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, గంజాయి విక్రయాలపై తమకు సమాచారం అందిస్తే చర్యలు చేపడతామన్నారు. స్మగ్లర్లను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి 2టౌన్ సిఐ తులసీదర్‌తో కలిసి డీఎస్పీ శ్రీకాంత్ రివార్డులు అందజేశారు.

కనకదుర్గ అమ్మవారి ఆషాడం సారే

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్ర రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో విజయవాడలోని దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆషాడ మాస సారే మహోత్సవం ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ కార్యక్రమం అందులో భాగంగా విజయవాడలోని ఆర్యవైశ్యుల చే స్థాపించబడ్డ వైశ్య నేత్ర ఆధ్వర్యంలో అమ్మవారి శారీ మహోత్సవం ఘనంగా నిర్వహించారు పట్టు వస్త్రాలు, అనేక మహా ప్రసాదాలు, పసుపు, కుంకుమ, గాజుల,తో ఊరేగింపుగా మేళ తాళాల మధ్య అమ్మవారికి సమర్పించారు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి బోర్డ్ మెంబర్ కేసరి నాగమణి స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వారికి తులసి తల్లి మొక్కను అందజేసినారు ,వైశ్య నేత్ర ప్రెసిడెంట్ నంబూరు సాయి ప్రభు, ట్రెజరర్ శాంతి పోలేపల్లి సెక్రటరీ బి.బద్రీనాథ్, ఆర్యవైశ్య నేత్ర మెంబర్స్ కుటుంబ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్తలు సతి సమేతంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

ఆకాశాన్నంటిన నిత్యావసర ధరలు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): జగన్ ప్రభుత్వంలో నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయని పేద, మధ్య తరగతి ప్రజలకు దుర్భర పరిస్థితులను కల్పిస్తున్నారని మహిళా సమైఖ్య విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం లెనిన్ సెంటర్ వద్ద పచ్చిగడ్డి, ఆకులతో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డూ అదుపు లేకుండా నిత్యావసర ధరలను పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నం వండుకునే వంటగ్యాస్ సిలిండర్ ధర గతంలో రూ.400 ఉంటే, ఇప్పుడు రూ.1100 చేరిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు (టమాట కిలో రూ.150, పచ్చిమిర్చి రూ.100) అడ్డూ, అదుపూ లేకుండా పెరుగుతున్నాయని మండిపడ్డారు. ఈ ధరలు మహిళలకు వంటింట్లో మంట పుట్టిస్తున్నాయన్నారు. కుటుంబంలో సగటు ఖర్చు వీళ్ళ అధికారంలో రెండింతలు దాటిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కడుపులు కొట్టి కార్పొరేట్ శక్తులకు దేశ, రాష్ట్ర సంపదను తాకట్టు పెడుతున్న కారణంగా ప్రజలు ఆకులు, అలములు, పచ్చి గడ్డి తినాల్సిన పరిస్థితి దాపురించిందని విమర్శించారు.

14 రకాల నిత్యవసర సరుకులు రేషన్ డిపోలు ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీకి గంగిరెద్దుల తలూపుతున్న జగన్ నిత్యావసర ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకోకపోతే, మహిళా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు తమ్మిన దుర్గ, డి సీతారావమ్మ, మూలి ఇందిర,డి.పుష్ప, జి రాహేళమ్మ, బంకా ఝాన్సీలక్ష్మి, చింతాడ పార్వతి, దుర్గాసి రమణమ్మ, ఎస్కే నాగూర్ బి, లంక నారాయణమ్మ, బి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారంటీపై టీడీపీ చైతన్య యాత్ర

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలతెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రెండో రోజు శనివారం సాయంత్రం నిడుమోలు గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ మినీ మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. సంపద సృష్టి, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని పేర్కొంటూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు జొన్నలగడ్డ రవి, మాజీ ఎంపీటీసీ వంతపులి రాము, విశ్రాంత ఫైర్ ఆఫీసర్ గొంతు పులి వెంకటేశ్వరరావు, తోపాటు పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో దళితులకు ఓటు హక్కు తప్ప ఏ హక్కులు ఉండటం లేదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దళితులకు అందాల్సిన ప్రాథమిక హక్కులు ఏవి ఏజెన్సీ ప్రాంతాల్లో లభించటం లేదని ముఖ్యంగా ఎస్.సి. పిల్లల చదువుల కోసం గురుకుల హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ఇన్ఫాం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గెడ్డం బాపిరాజు డిమాండ్ చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం, ఏజెన్సీలో ఉన్న ఎస్.సి లకు వర్తించటలేదన్నారు.3 లక్షలపైన ఉన్న దళితుల స్థితిగతులపై ఎస్.సి. కమీషన్ వెంటనే విచారణ జరిపించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక ఓటు హక్కు తప్ప ఏ హక్కులు ఉండటంలేదన్నారు. దళితులు దుర్భరజీవితం అనుభవిస్తున్నారన్నారు.దళితులకు అందవలసిన ప్రాథమిక హక్కులు ఏవి ఏజెన్సీలో కల్పించలేకపోవటం దురదుష్టకరమన్నారు. భవిష్యత్ తరాలు బాగుపడాలంటే వెంటనే ఏజెన్సీలో అన్ని హక్కులు దళితులకు కల్పించాలని కోరారు. అనంతరం ఇన్ఫాం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా న్యాయవాది మట్టా విద్యార్థి, ప్రధానకార్యదర్శిగా ముప్పిడి రామ్ సాగర్‌ను ఎనుకున్నారు. ఈ కార్యక్రమములో దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు మద్దా పిచ్చయ్య, ఎ.పి.యం.ఆర్.పి.ఎస్. అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు, అరుంధతి బంధుసేవామండలి రాష్ట్ర అధ్యక్షులు మట్టా వరసాయి ప్రసాద్, బేడ, బుడగ, జంగం అధ్యక్షులు వనం నాగేశ్వరరావు, వేమగిరి ముసలయ్య,దక్కలి హక్కుల పోరాట సమితి నుండి ఏసపోగు బాబు, ఇంఫార్మ్ సెంట్రల్ కమిటీ గురుంది పల్లి పాల్, దేవరపల్లి అజయ్‌బాబు, శిఖా కోటయ్య.జువనపుడి వాసు బాబు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన ఈక్విటీ అవకాశాల కోసం 'కెనరా రోబెకో మల్టీ క్యాప్ ఫండ్' ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అతి పురాతన మ్యూచ్యువల్ ఫండ్ కెనరా రోబెకో మ్యూచ్యువల్ ఫండ్ కెనరా రోబెకో మల్టీ క్యాప్ ఫండ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఈక్విటీ మార్కెట్ల అత్యంత విలువైన ప్రయోజనాలను పెట్టుబడిదారులకు అందించేందుకు ఉద్దేశించబడింది. లార్జ్, మిడ్ స్మాల్ క్యాప్ స్టార్లలో వైవిధ్యభరితమైన పెట్టుబడుల ద్వారా దీర్ఘకాలిక మూలధనాన్ని పెంచుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది.ఇప్పుడు కొత్తగా ప్రకటించిన ఈ ఫండ్ ద్వారా వచ్చిన మొత్తాన్ని వివిధ మార్కెట్ క్యాపిటలైజేషన్ల కంపెనీల్లో పెట్టుబడులు పెడతారు. తద్వారా పోర్ట్ ఫోలియో పనితీరును రూపొందించడంలో సహాయపడుతోంది.

వైద్యుడంటే దేవుడితో సమానం : ఇంతియాజ్

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : వైద్య నారాయణో హరిః అని మన పెద్దలు చెప్పినట్లు, వైద్యుడ్ని దేవునితో పోలుస్తారని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ముఖ్యకార్య నిర్వహణాధికారి ఏఎండీ ఇంతియాజ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం విజయవాడ లోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లోని సెర్ప్ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం మరియు 'వైద్యరత్న' పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు బిదాన్ చంద్ర రాయ్ జయంతిని వైద్యుల దినోత్సవం జరుపుతారు. బి.సి.రాయ్ గొప్ప రాజకీయవేత్త, మానవతావాది అని ఆయన సేవల్ని కొనియాడారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ కనిపించని దేవుడికంటే కనిపించే వైద్యుడ్ని దేవుడిగా భావిస్తారని వివరించారు. అనంతరం అవార్డు గ్రహీతలు డాక్టర్ కోడే ప్రభాదేవి, డాక్టర్ జాన్ బాబు, డాక్టర్ నీరజ్ కాంత్ లను వైద్యరత్న అవార్డుతో, ఎల్.వి.ఎస్.ప్రసన్న కుమార్, సవరం రోజీ రంజిత, గుజ్జర్ సిద్ధార్థ లను సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వేముల హజరత్తయ్య గుప్త వ్యవహరించారు. వేదిక పై గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్, డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి,అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు, కవులు రిజీనా, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సర్పంచ్ బృందం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ గ్రామ పరిధిలోని ప్రభుత్వ హాస్పటల్ రోడ్డులో దివంగతమాజీ ముఖ్యమంత్రి డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని కారుణ్య యూత్ రూరల్ డెవలప్మెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య యాజమాన్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్య నివారణకు శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ప్రముఖ సంఘ సేవకులు మద్దాల వీరస్వామి,కూచిపూడి వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు లంకపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. సర్పంచ్ దివంగత ముఖ్యమంత్రి జన్మదిన పురస్కరించుకుని ఈ విధంగా మొక్కలు నాటడం అనేది ఒక మంచి శుభ పరిణామం అని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేవైఆర్డి డైరెక్టర్ తూము మధుసూదనరావు , నాగేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వంటశాల నిర్మాణానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : వంటశాల నిర్మాణం నిమిత్తం శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు విరాళం అందజేశారు. వేకనూరులోని సంతాన వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల శ్రీనివాస కళ్యాణమండపంలో వంటశాల నిర్మాణానికి శనివారం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు దివి కృష్ణమాచార్యులకు శ్యామ్ కిషోర్ నాయుడు తన తండ్రి తోట చక్రపాణి జ్ఞాపకార్థం తన వంతు సహాయంగా రూ.11 వేల నగదును ఆలయ ఆవరణలో అందచేశారు. ఈ కార్యక్రమంలో బోగాధి చంద్రశేఖర్, బచ్చు శ్రీనివాసరావు, రేపల్లె శ్రీనివాసరావు, గోవిందరాజులు, తుంగల సురేష్, రామాంజనేయులతో పాటు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): నగరంలోని దీపక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం శనివారం నిర్వహించినట్లు దీపక్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్ పి.సురేష్కుమార్ తెలిపారు. ఈ వైద్యశిభిరంలో 274 మందికి బిపి, షుగర్, బ్లడ్ గ్రూప్, ఈసీజీ, ఈ ఈ జి టెస్టు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులను ఇచ్చనట్లు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి వారి కుటుంబ సభ్యులకు హాస్పిటల్ నందు ఓపీ ని ఉచితంగా అందుబాటులో ఉంటుందని, మిగిలిన పరీక్షలపై 50 శాతం రాయితీని అందిస్తామని వివరించారు. ఈ వైద్యశిభిరాన్ని డాక్టర్ శ్రీ సత్య హర్షిత, డాక్టర్ వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.

నాలుగో తరగతి ఎన్టీఆర్ జిల్లా ఉద్యోగుల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్టీఆర్ జిల్లాకు జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ముగిశాయని జిల్లా ఎన్నికల అధికారి,రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ తెలిపారు. ఆదినారాయణ,శ్రీనివాసరావు ప్యానలకు సంబంధించిన అభ్యర్థులంతా జిల్లా కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు.శనివారం గాంధీనగర్ లోని ఎన్జీవో హెూంలో జరిగిన నాలుగో తరగతి ఉద్యోగుల ఎన్నికలలో మొత్తం తొమ్మిది పోస్టులకు జరిగిన ఎన్నికలలో 9 నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యాయి దాంతో మొత్తం అందరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.ఈ కార్యవర్గానికి మూడు సంవత్సరాల వరకు కాల పరిమితి ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఎ.ఆదినారాయణ జిల్లా అధ్యక్షులు,ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌కు చెందిన టి.శ్రీనివాస్ కార్యదర్శి, సహాధ్యక్షులుగా వి.రాంప్రసాద్,ఎన్ సి సి డిపార్ట్‌మెంట్ ఉపాధ్యక్షులుగా ఆర్.రమేష్ ఐటిఐ డిపార్ట్‌మెంట్ ఎన్ నాగమణి ఎస్ ఆర్ ఆర్ కాలేజ్, జాయింట్ సెక్రటరీగా డివిజి ప్రసాద్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సునీల్ నాయక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డీవీ.సురేష్ పశుసంవర్ధక శాఖ,కోశాధికారిగా ఎస్‌కె.మౌలా,కోపరేటివ్ డిపార్ట్‌మెంట్ ఎన్నికైనట్లు ప్రకటించారు.ఎన్నికల ఫలితాలు విడుదల చేసిన తర్వాత జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలపై ప్రయోజనాలపై కొత్త కార్యవర్గం కృషి చేస్తుందని, దానికి జిల్లా జేఏసీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు.ఉద్యోగులకు సంబంధించిన సరెండర్ లీవులు మిగిలిన బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. మరో అతిథిగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా యూనిట్ జిల్లాలోనే కాదు రాష్ట్ర సంఘానికి కూడా ఎంతో కీలకమైన యూనిట్ అని కొత్తగా ఎన్నికైన కార్యవర్గం జిల్లాలోని విషయాలతో పాటు రాష్ట్ర సంఘానికి కూడా పూర్తి చేదోడుగా ఉండాలని కోరారు.నాలుగో తరగతి ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలను ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా ఎన్జీవో సంఘ కార్యదర్శి ఎండి ఇక్బాల్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు. తదుపరి ఎన్నికల అధికారి నూతనంగా ఎన్నిక కాబడిన అభ్యర్థులు అందరితో ప్రతిజ్ఞ చేయించి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి వివిధ డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

పశు సంపద వృద్ధికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : పశువులకు మెరుగైన ఆధునిక వైద్యసేవలు అందించేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. పశువైద్యశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు శనివారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 154 పశు వ్యాధి ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించగా 70 ప్రయోగశాలలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా పశువులకు 215 రకాల వైద్య పరీక్షలు అందుబాటులోనికి రావడంతో పశువులకు సత్వర వైద్యసేవలు అందుతాయన్నారు. సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలను మినరల్స్ ప్యాకెట్లను రైతులకు సింహాద్రి అందచేశారు. పశు సంవర్ధన శాఖ ఎడి బి సాంబశివరావు మాట్లాడుతూ పాత పశు వైద్య శాల భవనం శిధిలం అవ్వడం వల్ల దానిని తొలగిస్తే పశు వైద్య సేవలకు ఉపయోగపడుతుందని ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే, ఆర్&బి డి.ఇ వరలక్ష్మీని పిలిపించి భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎం.పి.పి తుంగల సుమతీదేవి, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, తదితరులు పాల్గొన్నారు.

పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ప్రారంభం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక సత్యనారాయణపురం రోడ్డులో వున్న పశు వైద్యశాల నందు డాక్టర్ వైఎస్ఆర్ నియోజకవర్గస్థాయి పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయ భాను మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పశువైద్యశాలలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. దానిలో భాగంగా వైయస్సార్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా పశు వైద్యశాలల నందు పశువుల రోగనిద్ధారణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పశుపోషకుల ఇంటిముంగిటే మూగజీవాలకు మెరుగైన వైద్యసేవలందించే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యసేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఒక్కో ల్యాబ్ కు 10 లక్షల విలువ గల శాస్త్రీయ పరికరాలు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,కౌన్సిలర్లు పందుల రోశయ్య, నాయకులు ఫిరోజ్ ఖాన్, తన్నీరు నాగేంద్ర, షేక్ మొహిద్దిన్, గోగుల వెంకయ్య, కొత్త పురుషోత్తం, డిడి వెంకటేశ్వరరావు, ఏడి భవాని ప్రసాద్, తదితర పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు అదుపులో విఫలం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): నిత్యావసరల ధరలు అదుపు చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అయ్యాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. ధరలు పెరుగుదలతో కుటుంబాన్ని నడపటానికి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సమాఖ్య 58వ డివిజన్ ప్రథమ మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 58వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సింగ్ నగర్ కృష్ణ హోటల్ వద్ద సీపీఐ కార్యాలయంలో ఈ మహాసభ జరిగింది. మాజీ కార్పొరేటర్ తమ్మిన దుర్గా అధ్యక్షతన ఉత్సాహంగా జరిగిన ఈ సభలో దుర్గాంబ మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ మహిళలపై అత్యాచారాలు, హత్యలు, ఆత్మహత్యలు ఎక్కువయ్యాయన్నారు. బిల్కిస్ భాను కేసు అత్యంత హేయమైందన్నారు. అత్యాచారం చేసి, 8 మందిని హత్యచేసి, మూడేళ్ల బాలికను బండకేసి కొట్టి హత్యచేసిన పరిస్థితులు నేడు చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమాజంలో మహిళలకు భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ఆకలి, హింస పెరిగిపోతుందని, చిన్నారులపై దాడులు పెరుగుతూ తిరోగమన దిశలో ఉన్నామన్నారు. " ఆహార భద్రత లేదు, విద్యా, వైద్యం సామాన్యులకు అందడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొవటానికి మహిళలంతా ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే వి భాస్కరరావు, డివిజన్ కార్యదర్శి ఎన్ లక్ష్మీనారాయణ, నాయకులు దుర్గాసి రమణమ్మ, చింతాడ పార్వతీ, డి పుష్పవతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నిక జరిగింది.

నూతన కమిటీ వివరాలు:

అధ్యక్షులు వి కన్నమ్మ, కార్యదర్శి ఎస్ కె నాగుర్ బి, కోశాధికారి ఎం సత్యవతి, కమిటీ సభ్యులుగా ఎస్ రాజ్యలక్ష్మి, కే వి నిర్మల సామ్రాజ్యం, సుబ్బమ్మ, టి దుర్గ, పల్లెల దుర్గ, సుచిత్ర, మీనాకుమారి, షేక్ నన్నాబి ఏకగ్రవంగా ఎంపికైనారు.

నల్లమందు పట్టివేత

-ముగ్గురి అరెస్టు

-2.5 కేలోల ఓపీయం స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: నల్లమందు తరలిస్తున్న ముగ్గురిని విజయవాడ వన్‌టౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 2.5కీలోల ఓపీయం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి సీఐ సురేష్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన భిఖారామ్(31), ముకేష్‌జాట్(33). దినేష్ బిష్ణోయి(32)లు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉంటూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. రాజస్థాన్ నుండి తీసుకుచ్చిన నల్లమందు వన్‌టౌన్‌లోని సామారంగం చౌక్‌లో అక్రమ రవాణా జరుగుతున్న సమాచారంతో సీఐ సురేష్ రెడ్డి ఎస్సై శంకర్‌తో కలిసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. నల్లమందు తయారీలో ఉపయోగించే ముడిపదార్థం, ఒక ఎలాక్ట్రానిక్ కాటా, ఫ్యాకింగ్ సామాగ్రిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

ఏసీపీ డాక్టర్ హనుమంతరావు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు విజయవాడ పశ్చిమ ఏసీపీ డాక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తెల్లవారుజామున విజయవాడ వైఎస్సార్ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 3గంట నుంచే పోలీసు బలగాలను కాలనీలో మోహరించారు. ఇంటింటా సోదాలు నిర్వహించారు. ద్విచక్రవాహన పత్రాలు, ఆధాకర్‌కార్డ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రక్షణ కోసమే పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. పశ్చిమంలో అసాంఘిక కార్యకలాపాలు సాగించే అవకాశం లేకుండా నిఘా ఏర్పాటు చేసి, చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒక వేళ ఇస్తే తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమ పై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. యువత చదువు పై శ్రద్ధ వహించాలన్నారు.అనంతరం 17 బ్లాక్‌లోని 544 ఇళ్ళపై సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 5 ఆటోలు, 3 ద్విచక్రవాహనాలు, అక్రమంగా నిల్వ ఉన్న 32 మద్యం సీసాలతో పాటు ఆ వ్యక్తిని ఆదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీల్లో టూటౌన్ సీఐ సుబ్రమణ్యం, వన్‌టౌన్ సీఐ సురేష్‌రెడ్డి, భవానీపురం సీఐ అబ్దుల్ సలాం, ఎస్సైలు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ శివారులో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణ శివారు ప్రాంతంలో సర్కిల్ ఇనస్పెక్టర్ జానకి రామ్, ఎస్ ఐ బి వి రామారావు గంజాయి అమ్ము చున్న స్థావరాల పై స్పెషల్ రైడ్ చేసి 2 కేజీల గంజాయి ని పట్టుకుని, ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసారు. ఈ మేరకు శనివారం స్థానిక సి ఐ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో సి ఐ జానకి రామ్ వివరాలు వెల్లడించారు. పట్టణ శివారు ప్రాంతమైన క్రిస్టియన్ పేట సమాధుల వద్ద గంజాయి తాగుతున్న అయిదుగురు వ్యక్తులను పట్టుకుని విచారించగా వారి వద్ద 2 కేజీ ల గంజాయి కలిగి ఉండటాన్ని గమనించి జగ్గయ్యపేట డిప్యూటీ తహశీల్దార్ ని నేర స్థలముకు పిలిపించి ఆయన సమక్షం లో విచారించి వారి వద్ద వున్న 2 కేజీ ల గంజాయిని సీజ్ చేసి వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 1.దోరేపల్లి గోపి చంద్ ఏ గోపి, తండ్రి పేరు బలరామ్, వయస్సు 23 సం, కులం మాదిగ, మిట్టపల్లి గ్రామం,తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా, ప్రస్తుతం అన్నవరం గ్రామం జగ్గయ్యపేట మండలం. 2. కందుకూరి వెంకటేష్, తండ్రి పేరు శ్రీనివాసరావు, వయస్సు 21 సం, కులం మాదిగ, అన్నవరం గ్రామం,జగ్గయ్యపేట మండలం. 3. షేక్ సాయితుల్లా ఏ సాయి, తండ్రి పేరు ఇమామ్, వయస్సు 23 సం, కులం దూదేకుల, నకాసి బజార్,జగ్గయ్యపేట మండలం. 4.బండ్ల సాయి కుమార్ ఏ సాయి, తండ్రి పేరు నరసింహారావు, వయస్సు 25 సం, కులం కమ్మ, ద్వారకుంట గ్రామం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా. 5. వేముల హర్షవర్ధన్ సాయి ఏ హర్ష, తండ్రి పేరు మోహన రావు, వయస్సు 23 సం, కులం నాయీ బ్రాహ్మణ, చెరుకూరి వారి వీధి, జగ్గయ్యపేట మండలం.

పాత శివాలయంలో అవినీతిపై విచారణ చేయండి

- మాకు న్యాయం చేయండి..

- ప్రభుత్వానికి అర్చకులు, షాపు లీజుదారుల వినితి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్:): విజయవాడ వన్‌టౌన్‌లోని పాత శివాలయంలో అవినీతి పై విచారణ చేసి మాకు న్యాయం చేయాలని అర్చకులు, షాపు లీజుదారులు కోరారు. శనివారం శివాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రకాష్ మాట్లాడుతూ గత ఈవో హేమలతా దేవి పాత శివాలయంలో నాలుగేళ్లుగా ఈవోగా పనిచేశారని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల, అర్చకుల జీతభత్యాలు పెంచుతామని తమ వద్ద నగదు తీసుకున్నారని చెప్పారు. తమకు జీతాలు లేకుండానే జీవితాన్ని నెట్టుకొస్తున్నామన్నారు. ఇక్కడ పనిచేసే అర్చకులు పదవీ విరమణ పొందిన పదవీ విరమణ పోందిన డబ్బులు ఇప్పటి వరకు పడలేదన్నారు. పాత శివాలయంలో టిక్కెట్లు ధరలు పెంచడం వలన భక్తుల సంఖ్య తగ్గిందన్నారు. పాత ఈవో హేమలంతా అవినీతి వలన ఆలయం అభివృద్ధి నోచుకోలేదన్నారు. లీజుదారుడు మల్లిఖార్జునరావు మాట్లాడుతూ గత ఈవో హేమలతా పాత శివాలయంలో ఉన్న పాత ఇనుమును సంబంధిత అధికారుల అనుమతి లేకుండా విక్రయాలు చేశారని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఈవో అవినీతి పై విచారణ చేయాలని, అర్చకులకు న్యాయం చేయాలని కోరారు.

ప్రాణం కంటే విలువైనది లేదు : ఏసీపీ జనార్దన్

విశాలాంధ్ర- కంచికచర్ల: ప్రాణం కంటే విలువైనది మరేది లేదని ప్రమాదాలకు గురై అవగాహన లోపంతో నిర్లక్ష్యంతో ఎంతో విలువైన జీవితాన్ని కోల్పోతున్నా రని ఏసిపి జనార్ధన్ నాయుడు తెలిపారు. సెల్ఫోన్ కు గార్డు ఎంత ముఖ్యమో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వాహనదారులకు హెల్మెట్ కూడా అంతే ముఖ్యమని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టు కోవాలని ఆయన కోరారు. హెల్మెట్లపై అవగాహన కల్పిస్తూ శనివారం రూరల్ పరిధిలోని పోలీసులు గ్రామస్తులతో కలసి కంచికచర్ల పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని చెరువు కట్ట వద్ద నుండి పట్టణ శివారు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో బాధితుల మానసిక స్థితిని ఊహించడం కష్టమనీ ఆ స్థితిలో ఉన్న బాధితులకు సహాయం చేయడం కనీస ధర్మమని ఆయన అన్నారు. రూరల్ సీఐ ఐవి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని, తాగి వాహనం నడపకూడదని, ముగ్గురు ఒకే వాహనం మీద వెళ్ళకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చెయకూడదని, రోడ్డు దాటే టప్పుడు నిధానం గా దాటాలని, మైనర్లకి వాహనం ఇవ్వకూడదని, లైసెన్స్ వున్న వాళ్ల మాత్రమే వాహనం నడపాలని, స్పీడ్ మరియు ర్యాష్ డ్రైవింగ్ వలన యువత ప్రాణాలు కోల్పోతున్నారని, తెలిపారు.రహదారి భద్రతా నియమాలను అందరూ పాటించాలన్నారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాద సయమంలో తలకు దెబ్బ తగలకుండా కాపాడుతుందని చెప్పారు. రహదారి భద్రతపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఎస్సై పి సత్య వెంకట సుబ్రహ్మణ్యం సిహెచ్ సత్యనారాయణ హైమావతి వీరులపాడు ఎస్సై జి, మహా లక్ష్మణుడు చందర్లపాడు ఎస్సై జి, రామకృష్ణ పాల్గొన్నారు.

ఏపీసిపిఎస్ఇఎ ఉద్యోగ సంఘాల ప్రతి ఘటన ధర్నా

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : జీపీఎస్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని పాత పెన్షన్ విధానానే అమలు చేయాలని సీపీఎస్ ఉద్యోగ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు కోట్ల రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీఎస్ విధివిధానాలు రాకుండా బాగుందనే సర్టిఫికేట్ ఎలా ఇచ్చారని ఉద్యోగ సంఘాలా నాయకులను ప్రశ్నించారు. సీపీఎస్ వల్ల నష్టపోయే తమతో ప్రభుత్వం ఎందుకు చర్చలు చేయడం లేదని నిలదీశారు.సీపీఎస్‌ను రద్దు చేయాలంటూ ఏపీసీపీఎస్ ఉద్యోగులు అలంకార్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. సీపీఎస్ రద్దు... జీపీఎస్ వద్దు.. ఓపీఎస్ ముద్దు.. అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ మాట తప్పను, మడమ తిప్పను అన్న జగన్మోహన్ రెడ్డి మాట మార్చారన్నారు. సీపీఎస్ రద్దు నాకొదిలేయండి అన్న వ్యక్తి.. మమ్మలనే వదిలేయమంటున్నారని మండిపడ్డారు. తన మ్యానిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని చెప్పిన జగన్ ఇప్పుడు వాటినీ అవమానించేలా వ్యవహరించారన్నారు. సీపీయస్ నే చిన్న మార్పు చేసి జీపీఎస్ అన్నారని.. జీపీఎస్ వల్ల తమకు ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. జేఏసీ నాయకులు ఏవిధంగా అంగీకరించారో అర్థం కావడం లేదని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మాట నిల బెట్టుకోకుంటే వచ్చే ఎన్నికలలో తప్పకుండా ఓడిస్తామని ఏపీసీపీఎస్ ఉద్యోగులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఏపిటిఓ, సభ్య సంఘాలు, ఎఫ్ ఓ ఆర్ టి ఓ, ఏపీటీఎఫ్, యుటిఎఫ్, ఎస్ టి యు, ఎన్ టి ఏ, పి ఆర్ టి యు, ఆర్టీసీ సిఐటియు, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ, ఏపీ యుఎస్ నాయకులు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ కొట్ల రాజేష్, నాపా ప్రసాద్ హృదయ రాజు, ఎన్జీవో నాయకులు సాగర్ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి సాయి శ్రీనివాస్, సుధీర్ బాబు యుటిఎఫ్ సుందరయ్య, లెనిన్ ఏపీసిపిఎస్ఇఏ రాష్ట్ర, జిల్లా నాయకులు సీఎం దాస్, కె. రాం ప్రసాద్, హుస్సేన్, మాగంటి శ్రీనివాసరావు, సిహెచ్. నరసింహ రావు, బివి మల్లికార్జున రావు, పి. సత్యనారాయణ, ఫణి, రఫీ కె. నాంచారయ్య, కె. శివరామప్రసాద్, శీను, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీరు సీసాతో దాడి ... తీవ్రగాయాలు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: బీరు సీసాతో దాడి చేసిన ఘటన శనివారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అంబేద్కర్‌నగర్‌కు చెందిన అనీల్(35), దుర్గమోహన్(35)లు మద్యం సేవించి బీర్ సీసాలతో ఒక్కరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో అనీల్‌కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దాడికి పాల్పడిన ఇద్దరు కూడా గతంలో భవానీపురంలోని ఓ కీడ్నాప్ కేసులో ముద్దాయిగా ఉన్నారు. ఈ మేరకు పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాకుళం, ఏలూరు, కృష్ణా జిల్లాల సరిహద్దులోని ఆర్‌టీఏ చెక్ పోస్టులపై తెల్లవారుజామున ఏసీబీ ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర-విజయవాడ : శ్రీకాకుళం, ఏలూరు, క్రిష్ణా జిల్లా ల సరిహద్దులోని ఆర్‌టిఏ చెక్ పోస్టుల వద్ద సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని, ప్రభుత్వం నిర్ధరించిన రుసుము కంటే అదనంగా వసూలు చేస్తున్నారని, కొంత మంది లారీ డ్రైవరుల నుండి పెద్ద ఎత్తున డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని ఏసీబీకి ఫిర్యాదులు అందటంతో శనివారం తెల్లవారుజామున ఒరిస్సా సరిహద్దు (ఇచ్చాపురం) శ్రీకాకుళం జిల్లా, తెలంగాణ సరిహద్దు (జీలుగుమిల్లి)ఏలూరు జిల్లా, గన్నవరం (విజయవాడ) వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్‌టిఏ చెక్ పోస్టుల పైన ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఒరిస్సా సరిహద్దు (ఇచ్చాపురం) శ్రీకాకుళం జిల్లా చెక్ పోస్ట్ వద్ద జరిపిన సోదాల్లో విధులు నిర్వహిస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ఇద్దరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల తో పాటు సిబ్బంది వద్ద నుండి ప్రభుత్వానికి చెందిన 5,00,000 రూపాయల తోపాటు అనధికారకంగా వసూలు చేసిన 2,21,000 రూపాయలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ సరిహద్దు (జీలుగుమిల్లి)ఏలూరు జిల్లా చెక్ పోస్ట్ వద్ద జరిపిన సోదాల్లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ఇద్దరు హోం గార్డ్స్ వద్ద ప్రభుత్వానికి చెందిన 1,05,000 తో పాటు ఇద్దరు ప్రైవేట్ వ్యక్తుల వద్ద నుండి 1,23,000 రూపాయలుతో పాటు ఏఎంవీఐ వద్ద నుండి 30,000 స్వాధీనం చేసుకున్నారు. గన్నవరం (విజయవాడ) వద్ద తత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆర్‌టిఏ చెక్ పోస్టు వద్ద జరిపిన సోదాల్లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ఇద్దరు హోం గార్డ్ లు, ఇద్దరు ప్రైవేట్ వ్యక్తుల వద్ద నుండి సుమారు 19,000 రూపాయలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్నారు. మూడు ప్రాంతాలలోని చెక్ పోస్టుల పైన జరిపిన దాడులలో ఒక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, నలుగురు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల తో పాటు ఐదుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయటంతో పాటు అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు.

ప్రజా సంక్షేమ పథకాలకు సూత్రధారి డాక్టర్ వైఎస్ఆర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలకు మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారని నున్న పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తన పాదయాత్రతో 2004లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన వైఎస్ఆర్, తన సంక్షేమ పథకాల అమలు ఫలితంగా రెండోసారి 2009లో కూడా పార్టీని అధికారంలోకి తెచ్చారన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్నలో వైసీపీ ఆధ్వర్యంలో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా పాలకేంద్రం అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ సభ్యుడు పెయ్యల రాజా ఇతర నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు డాక్టర్ దుట్టా రామచంద్రరావు, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ యార్లగడ్డ వెంకటరావు ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గంలో పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ కన్వీనర్ భూముల బాలశేఖర్‌రెడ్డి, నాయకులు అవుతు నాగిరెడ్డి, యర్కారెడ్డి కోటిరెడ్డి, బొంతు శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో వైఎస్ఆర్ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : విజయవాడ కొత్తపేట స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కేక్ కట్ చేశారు. డివిజన్లోని శానిటరీ వర్కర్స్ కి వర్షాకాలంలో ఇబ్బందులుపడకుండా రెయిన్ కోట్స్, పండ్లు పంపిణీ చేశారు.రాజేష్ గారు మాట్లాడుతూ మహానేత రాజశేఖర్ రెడ్డి మరణం ఆంధ్రప్రదేశ్ ప్రజలకి తీరని లోటని అలాగే ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ఎన్నో పథకాలు ఆయన్ని ప్రజల్లో చిర స్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో 51 డివిజన్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

ఉచిత నాట్య శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ప్రతి ఆదివారం 11 గంటల నుండి 12 గంటల వరకు ఉచిత నాట్య శిక్షణ ఇవ్వనున్నట్లు గ్రంథాలయ అధికారిని కె.రమాదేవి తెలిపారు. ఈ నాట్య శిక్షణలోఅన్నీ వయసుల వారు పాల్గొనవచ్చునీ, నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన ప్రతీ ఒక్కరూ శిక్షణకు హాజరవ్వచ్చని వివరించారు.

'ఎస్ఆర్‌కే'కు యూజీసీ అటానమస్ హోదా

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ఎస్.ఆర్.కె. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) అటానమస్ హెూదాను ప్రధానం చేశారు. ఇంజనీరింగ్ విద్యలో నూతన విధానాలకు నాంది పలికి ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన సాంకేతిక విద్యను మరియు నైపుణ్యతను పెంపొందించడంలో ప్రతిష్టాత్మక సంస్థగా ఎదుగుతున్న యస్.ఆర్. కె.ఐ.టికు 10 ఏళ్ల పాటు స్వయం ప్రతిపత్తి హెూదాను యుజిసి మంజూరు చేసిందని కళాశాల సెక్రటరీ శ్రీ బోయపాటి శ్రీకృష్ణ తెలిపారు. విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల గల అంకిత భావం మరియు నిబద్ధతకు యస్.ఆర్.కె.ఐ.టి నాక్ ఏ గ్రేడ్ పొందిన విషయం తెలిసిందే అన్నారు. ఈ స్వయం ప్రపత్తి హెూదా విద్య, పరిశోధనా నైపుణ్యం యొక్క స్థిరమైన సాధనకు నిదర్శనంగా ఉందన్నారు. సంస్థనందు గల విశిష్ట అధ్యాపకులు మరియు అత్యుత్తమ మౌళిక సదుపాయాల ద్వారా విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన మరియు సృజనాత్మక, సమగ్ర సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించే వాతావరణం కల్పించడం ద్వారా తమ నిజమైన నిబద్ధతను తెలియజేస్తున్నదన్నారు. జాతీయ నూతన విద్యా విధానం 2020కు అనుగుణంగా విద్యార్థులకు అనేక ప్రయోజనాలను మరియు వారి సర్వతోముఖాభివృద్ధికి నూతన సిలబస్‌ను విద్యార్థుల పనితీరును మూల్యాంకనం చేసి సొంతంగా పరీక్షలు నిర్వహించే అధికారాన్ని కలిగి పారదర్శకత మరియు విద్యార్థుల పురోగతిని అంచనా వేయడంలో సమయపాలన నిర్వహిస్తూ ప్రసిద్ధ బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగాలు విద్యార్థులను వెతుక్కుంటే వచ్చే అవకాశాలను కల్పిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ బోయపాటి శ్రీ క్రిష్ణగారు, ప్రిన్సిపాల్ డా? యం. ఏకాంబరం నాయుడుని, ఏ.వో. బి. ప్రతాప్ ని మరియు అన్ని విభాగాధిపకులను, బోధనా మరియు బోధనేతర సిబ్బందిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు చేసిన కృషిని అభినందించారు.

మూసివేత దిశగా గ్రామీణ విద్యాలయాలు

మూతబడిన మోతేరావుపేట పాఠశాల,

ఏడాదిగా మూతకు గురైన చేపూరివారిపాలెం పాఠశాల

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: 'ఒక్కచోట కూడా ప్రభుత్వ విద్యాలయాలను మూసివేయకుండా చర్యలు తీసుకుంటాం' ఇది ప్రభుత్వం చేసిన ప్రకటన. పలు గ్రామాల్లో పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి. విస్సన్నపేట మండలంలో ఏడాది క్రితమే ఒక బడిని మూసివేయగా, ఈ ఏడాది మరోదాన్ని మూసివేశారు. ఇంకా పలు విద్యాలయాలు మూసివేత దశలో ఉన్నాయి. విస్సన్నపేట మండలం కొర్లమండ శివారు మోతేరావుపేట గ్రామంలోని మండలపరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఈ ఏడాది ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. ఇక్కడ ప్రభుత్వం మాత్రం ఒక ఉపాధ్యాయుడిని నియమించగా, అతను రోజూ బడికి వచ్చినట్లు రికార్డులు నమోదవుతున్నాయి. ఈ బడిలో తలుపులకు తాళాలు వేసి ఉండటం గమనార్హం. ఇదే పంచాయతీలోని చేపూరివారిపాలెం గ్రామంలో గత ఏడాది నుంచి విద్యార్థులు లేకపోవటంతో బడిని మూసివేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌పై మరోచోటకు పంపారు. వేమిరెడ్డిపల్లి(క) మండలపరిషత్తు పాఠశాలలో ప్రస్తుతం నలుగురు విద్యార్థులు ఉన్నట్లు రికార్డులు ఉన్నప్పటికీ, ఇద్దరు మాత్రమే హాజరవుతున్నారు. వీరికి బోధించేందుకు ఒక ఉపాధ్యాయుడు పనిచేస్తున్నారు. కలగర పంచాయతీ కలగర తండా ప్రాథమిక పాఠశాలలో సైతం ఐదుగురు విద్యార్థులు ఉన్నట్లు రికార్డులు ఉన్నా, బడికి మాత్రం నలుగురు హాజరవుతుండటంతో ఇక్కడ వారికి మాత్రమే బోధన కొనసాగుతోంది. తాతకుంట్ల (జిజి) ప్రాథమిక పాఠశాలలో పరిస్థితి కూడా పై విద్యాలయాలకు భిన్నంగా ఏమీ లేదు. త్వరలో వీటిని కూడా విలీనం చేసి, బడులను మూసివేసే ప్రయత్నం చేస్తారనే ఆందోళనను ఆయా గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎమ్యీవో సుధాకర్‌ను వివరణ కోరగా, బడి మూసివేసిన మోతేరావుపేట ఉపాధ్యాయునిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, వారి ఆదేశాల మేరకు మరోచోటకు డిప్యుటేషన్‌పై పంపేందుకు నిర్ణయం తీసుకోవలసి ఉందన్నారు.

లింకు దస్తావేజు పోయినది

నా క్లయింట్ కృష్ణాజిల్లా, విజయవాడ ఎన్టీఆర్ జిల్లా, అశోక్ సగర్ డోర్ నెం: 60-25-5, వాస్తవ్యులు కొండవల్లి సూర్యానారాయణ గారి కుమారుడు కొండపల్లి వీర కనక ప్రసాదరావు గారి సంజాయిషీతో తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు విజయవాడ, కృష్ణలంక, భ్రమరాంభపురంలోని దస్తావేజు లేఖరిని కలిసి వచ్చుచుండగా పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ వద్ద ఆటోలో ప్రయాణించున్న సమయములో చేతిలోని డాక్యుమెంట్స్ ఉన్న కవరులోని లింకు దస్తావేజు నెం: 4015/2000 పోయినట్లు గమనించి మరల వెనుకకు వెళ్ళి విచారించి వెతకగా దొరకలేదు. సదరు డాక్యుమెంట్ మా క్లయింట్ చెందిన ఇళ్ళ స్థలము యొక్క లింకు దస్తావేజు నెం:4015/2000 ది. 12-10-2000 న కంకిపాడు సబ్ రిజిష్టారు అఫీసు నందు రిజిష్టరు కాబడిన కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, పోరంకి గ్రామ పంచాయితీలో చేరిన సర్వే నెం:2/2బి గల 301.25 చ॥గ॥ల ఖాళీ నివేశన స్థలమునకు చెందినది. సదరు లింకు దస్తా వేజు ఎవరికైన దొరికినచో పైన తెలిపిన అడ్రసు కు గాని దిగువ నా అడ్రసుకు తెలియజేయ గలరు.

K.Satyanarayana Rao,
Advocate & Notary,
60-20-5, Ashok Nagar,
Vijayawada-520010.
Ph : 99515 55678.